క్లుప్తంగా

రజతోత్సవ సభ విజయవంతం చేయాలి



బీబీపేట : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సభకు ప్రతి గ్రామం నుండి నాయకులను, కార్యకర్తలను తరలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, మాజీ ఎంపీపీ బాలమణి, శ్రీనివాస్, బాపురెడ్డి, రాజు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



బిచ్కుంద(జుక్కల్): మండలంలోని పెద్దతక్కడ్‌పల్లిలో శనివారం కాంగ్రెస్ నాయకుడు రవీందర్ పటేల్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మంజూరైన రూ.10 లక్షలుతో పనులు ప్రారంభించమన్నారు. కార్యక్రమంలో నాయకులు హన్మంత్ రావు దేశాయి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీ కృషితోనే 50 పడకల ఆస్పత్రి మంజూరు



దోమకొండ: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితోనే దోమకొండలోని 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకలుగా మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 50 పడకల ఆస్పత్రిలో 22 మంది డాక్టర్లు పనిచేయాల్సి ఉంటుందని జీవోలో ఉన్నట్లు వివరించారు. దోమకొండతో పాటు బీబీపేట, భిక్కనూరు, పాల్వంచ, మాచారెడ్డి మండలాల్లోని గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, నాయకులు ఖలీం ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



పిట్లం(జుక్కల్): స్థానిక జీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి వామన్ రావు, ఎంపీడీవో కమలాకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి బల్‌రాం మాట్లాడుతూ ఎండలు ముదురుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు, గ్రామ పంచాయతీకి వచ్చే వారి కోసం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..



బాన్సువాడ : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం బాన్సువాడలో టీజీఈజేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు సమస్యల పరిష్కారానికి వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో టీజీఈజేఏసీ చైర్మన్ నరాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి దేవేందర్, అడిషనల్ జనరల్ కార్యదర్శి కుషాల్, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు నాగరాజు, సాయిరెడ్డి, ఎల్లారెడ్డి, హన్మంత్‌రెడ్డి, రాజు, చింతల లింగం, ముజీబొద్దీన్, దేవుల, విఠల్‌రావు, పూర్ణచందర్, బషీర్, చక్రధర్, భూమయ్య, యాదయ్య ఉన్నారు.

నేడు కుస్తీ పోటీలు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని లింగంపల్లి(ఖుర్దు) గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద ఆదివారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కుస్తీ వీరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



నర్వలో పూజలు అందుకున్న అంజనేయస్వామి



కామారెడ్డి కోదూరి హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయంలో..



బిచ్కుందలో పూజలు చేస్తున్న సోమాయప్ప స్వామి



భిక్కనూరులో..



దేవునిపల్లి హనుమాన్ ఆలయంలో..



తాడ్వాయి హనుమాన్ ఆలయంలో...



లింగారెడ్డిపేటలో ..



బోర్లం క్యాంపులో..



కామారెడ్డి అర్బన్ : అశోక్‌నగర్‌లో..

జై బోలో హనుమాన్ కీ..

- ఘనంగా హనుమాన్ జయంతి
- పలు చోట్ల అన్నదానం

సాక్షి,నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా శనివారం హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ మందిరాల వద్ద అన్నదానం నిర్వహించారు. పాత బాన్సువాడ హనుమాన్ ఆలయంలో హనుమాన్ విగ్రహానికి వెండితో తయారు చేసిన తొడుగు వేశారు.భజన మండలి ఆధ్వర్యంలో భజన కీర్తనలు ఆలపించారు. పలు ఆలయాల్లో హోమం నిర్వహించారు.





బాన్సువాడ హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, హనుమాన్ విగ్రహానికి వేసిన వెండి తొడుగు



పెన్సిల్ గ్రాఫైట్‌పై హనుమాన్ ప్రతిమ

బాన్సువాడ మండలం సోమేశ్వర్ గ్రామానికి చెందిన మైక్రో ఆర్టిస్టు మోహన్ హనుమాన్ జయంతిని సందర్భంగా పెన్సిల్ లెడ్‌పై హనుమాన్ ప్రతిమను చెక్కాడు.అతడిని గ్రామస్తులు అభినందించారు.



దోమకొండ: ముత్యంపేటలో హనుమాన్ జయంతిలో పాల్గొన్న స్వాములు



అచ్చంపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్సై శివకుమార్



గున్కుల్‌లో అన్నదానంలో పాల్గొన్న భక్తులు



లింగంపేట హనుమాన్ ఆలయంలో హోమంలో పాల్గొన్న భక్తులు, ఎల్లారెడ్డిలో..



మాచారెడ్డి చౌరస్తాలో.. యజ్ఞం



బస్వన్నపల్లిలో ర్యాలీ తీస్తున్న గ్రామస్తులు



సదాశివనగర్‌లో దోలారోహణం చేస్తున్న భక్తులు

సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో..



సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాంతారావు



దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

మద్నూర్(జుక్కల్): జిల్లాలో ప్రసిద్ధి చెందిన సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం భక్తులతో కిటకిటలాడింది. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వైభవంగా వేదమంత్రాలతో మధ్య ప్రత్యేక పూజలతో హనుమాన్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో జై హనుమాన్ నామస్మరణ మారుమోగింది. ఈ సందర్భంగా ఆలయంలో వారం రోజుల నుంచి భజనలు, కీర్తనలు, సప్తాహాలతో వివిధ కార్యక్రమాలలో భక్తులు నిమగ్నమయ్యారు. ఉదయం నుంచి చుట్టూ పక్కలా గ్రామాలకు చెందిన భక్తులు పాదయాత్రతో ఆలయానికి చేరుకోవడంతో యువకులు వారికి మజ్జిగ, అల్పాహారం పంచిపెట్టారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ, ధర్మకర్తల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సలాబత్‌పూర్ ఆలయం వద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఆలయం జాతీయ రహదారిపై ఉండటంతో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఆదివారం ఆలయ ఆవరణలో జాతర, కుస్తీ పోటీలను నిర్వహించనున్నారు.



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సింధే

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



ఎల్లారెడ్డిలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్న యువకులు



లింగంపేటలో హనుమాన్ చిత్ర పటంతో శోభాయాత్ర నిర్వహిస్తున్న యువకులు

ఎల్లారెడ్డిరూరల్/లింగంపేట/దోమకొండ : ఎల్లారెడ్డిలో హనుమాన్ జయంతి సందర్భంగా బజరంగ్ దళ్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో హనుమాన్ శోభా యాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పప్పువారి హనమాన్ ఆలయంలో ప్రత్యేకంగా పూజలను నిర్వహించిన అనంతరం హనుమాన్, శ్రీరాముడి విగ్రహాలతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ ఆలయం నుంచి పెద్ద మసీదు, గాంధీచౌక్, పోలీస్‌స్టేషన్ మీదుగా రామాలయం వరకు శోభాయాత్ర ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పట్టణంలోని పప్పు హనుమాన్ ఆలయం నుంచి రామాలయం వరకు నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర రూట్‌ను పరిశీలించి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ రవీందర్‌నాయక్ తెలిపారు. లింగంపేట మండల వ్యాప్తంగా హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం హనుమాన్ చిత్ర పటాలను ప్రత్యేక వాహనాల్లో ఏర్పాటు చేసి డిజే సౌండ్ సిస్టంతో యువకులు నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. దోమకొండ మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన శోభయాత్ర ఆకట్టుకుంది.

బీబీపేటలో డీజే అనుమతి ఇవ్వాలని నిరసన



బీబీపేట: హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్రకు డీజే అనుమతి ఇవ్వాలని కోరుతూ ఇస్సానగర్ గ్రామానికి చెందిన హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు శనివారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీజే చప్పుళ్లతో సామరస్యంగా తీస్తున్న శోభాయాత్రకు కూడా పోలీసులు కావాలని అనుమతులు ఇవ్వకుండా డీజే నిర్వాహకులను ఇబ్బందులు పెడుతున్నారని వారు వాపోయారు.

ఆధ్యాత్మికం

ఎల్లారెడ్డిలో ఘనంగా రథోత్సవం



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డిలో సీతారాముల రథోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలను రామాలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం రథంపై ఊరేగించారు. రామాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు రథయాత్ర కొనసాగింది.

భక్తిశ్రద్ధలతో సామూహిక నవదుర్గ వ్రతం



కామారెడ్డి అర్బన్: పట్టణంలోని శ్రీశారదామాత ఆలయలో పౌర్ణమి సందర్భంగా శనివారం సామూహిక శ్రీనవదుర్గ వ్రతం నిర్వహించారు. శనివారం నవదుర్గ వ్రతంతో పాటు హన్మాన్ జన్మదినోత్సవ వేడుక కావడంతో పెద్ద ఎత్తున భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు సతీష్‌పాండే, అజయ్‌పాండే, ఆలయ ప్రతినిధులు మహిపాల్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మకు బోనాలు



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని అయ్యపల్లి గ్రామంలో పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఇంటికో బోనం తీసుకొని గ్రామంలోని ప్రధాన వీధుల్లో శివసత్తులు, డప్పు వాయిద్యాలతో ఊరేగించారు.

ముగిసిన అఖండ హరినామ సప్తాహం

పిట్లం(జుక్కల్): మండలంలోని కంభాపూర్ గ్రామంలో నిర్వహించిన అఖండ హరినామ సప్తాహం శనివారంతో ముగిసింది. వారం రోజుల పాటు సప్తాహం నిర్వహించారు. భజనలు, కీర్తనలు ప్రవచనాలు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



భిక్కనూరు: మండలంలోని అంతంపల్లిలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో సీతారాముల ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పురం రాజమౌళి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్నారు.

నేడు రథోత్సవం



రామారెడ్డి: శ్రీ సీతారామచంద్ర స్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రథోత్సవం నిర్వహించనున్నారు.ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలిరానున్నారు.

ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన



లింగంపేట/ఎల్లారెడ్డి: లింగంపేట మండలం లింగంపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద, ఎల్లారెడ్డిలోని నల్లపోచమ్మ ఆలయం వద్ద శనివారం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు.అనంతరం మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



సంక్షిప్తం

ఎల్లారెడ్డి వాసికి భారత్ విభూషణ్ అవార్డు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డికి చెందిన చుక్క గోపాల్‌గౌడ్‌కు భారత్ విభూషణ్ అవార్డు 2025 దక్కినట్లు స్థానికులు తెలిపారు. ప్రముఖ చిత్రకారుడు చుక్క గోపాల్‌గౌడ్‌కు ముంబాయి సంస్థ నేషనల్ ఆర్టిస్టుగా గుర్తించి అతడికి భారత్ విభూషణ్ అవార్డు ప్రకటించినట్లు వారు తెలిపారు.

మిర్జాపూర్ వాసికి జీవితకాల సాఫల్య అవార్డు



నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని మిర్జాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ గుంటి భూపాల్ రాజుకు జీవితకాల సాఫల్య అవార్డు రావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా హసన్‌పర్తి మండలం అనంత సాగర్ ఎస్.ఆర్ యూనివర్సిటీలో వ్యవసాయ కళాశాల డీన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు భూసార పరిశోధనలో జీవిత కాల సాఫల్య అవార్డు వచ్చింది. కర్ణాటక లోని వెటర్నరీ యూనివర్సిటీలో అంతర్జాతీయ సదస్సులో చేసిన పరిశోధనలకు ఆయన ఈఅవార్డు అందుకున్నారు. గతంలో డాక్టర్ బోర్లాగ్, ఏ.వీ. కృష్ణయ్య, డాక్టర్ స్వామినాథన్ అవార్డు, డాక్టర్ పీజీ కృష్ణ బంగారు పతకాలను ఈయన పొందారు.

గ్రామస్తులందరూ ఐక్యంగా ఉండాలి

భిక్కనూరు : గ్రామస్తులందరూ ఐక్యంగా ఉండి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాలని హైదరాబాదుకు చెందిన మాధవరం నవ్య అభిలాష్ దంపతులు తెలిపారు. శనివారం మండలంలోని గుర్జాకుంట గ్రామంలో నిర్మించిన రెడ్డి ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని చెప్పారు.

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన యువతి, యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో నరేష్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సెలవు రోజు అయినదరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఇబ్రహీంపేట్‌లో 'గావ్ చలో..బస్తీ చలో'



బాన్సువాడ రూరల్ : మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు ఆధ్వర్యంలో గావ్ చలో..బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. కేంద్రం ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో అయోధ్యలో రామమందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు, వక్ఫ్‌బోర్డులో సంస్కరణలు, ఎన్ఆర్‌సీ వంటి సాహోసపేత నిర్ణయాలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.